మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంతో మంత్రి జూపల్లి కృష్ణారావు

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- పాలకవర్గాన్ని సన్మానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

మహ బూబ్‌నగర్, సెప్టెంబర్ 19 : మ హ బూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమి టీ నూతన పాతకవర్గం ప్రమాణ స్వీకారో త్సవం గురువారం అట్టహాసంగా జరిగింది. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవర ణలో ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ల మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో చైర్‌పర్సన్‌గా బెక్కరి అనిత, వైస్ చైర్మన్‌గా విజయ్‌కుమార్‌తోపాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రైతు సంక్షే మమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నద న్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధు సూదన్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఇతర ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంచాలి

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 19 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పెంచేం దుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని కలె క్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురు వారం పట్టణంలోని కేజీబీవీలో జిల్లాలోని మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేం దుకు కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించిందన్నారు. ప్రాథమిక స్థాయి లో ఎఫ్‌ఎల్‌ఎన్(ఫౌండేషన్ లెర్నింగ్ న్యూ మరసీ), ఉన్నత విద్యార్థుల కోసం లిప్(లె ర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం) అమలు చేస్తున్నట్లు తెలియ జేశారు. ఎఫ్‌ఎల్‌ఎన్‌లో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి బేస్‌లైన్ మధ్యంతర, తుది పరీక్షలు నిర్వ హి స్తారని తెలిపారు. లిప్ కార్యక్రమంలో భా గంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సా మర్థ్యాల పరీక్షలు నిర్వ హిస్తారని వివరిం చారు. ఎంఈవోలు, మండల నోడల్ అధి కారులు ప్రతి పాఠశాలను సందర్శించి ఎఫ్ ఎల్‌ఎన్, లిప్ కార్యక్రమాలను పరి శీలించా లని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలె క్టర్ గరిమనరుల, డీఈవో అబ్దుల్ ఘని, సె క్టోరియల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్వరలోనే క్రీడా హబ్ ఏర్పాటు

విద్యార్థినిని సన్మాస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, సెప్టెంబర్ 19 : నియోజకవర్గ కేంద్రంలో క్రీడా హబ్‌ను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతు న్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో అండర్-14, 17 బాల,బాలికలకు ఏర్పాటుచేసిన మండల స్థాయి టోర్నమెంట్ క్రీడా పోటీ లను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 14, 15 తేదీల్లో నిజామా బాద్ జిల్లాలో సైక్లింగ్ ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో మక్తల్ విద్యార్థి అనిత జాతీయ స్థాయిలో మూడో స్థానం రావడం ఆనందంగా ఉందని ఆ విద్యార్థిని ఎమ్మెల్యే సత్కరించారు. కార్య క్ర మంలో జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్, మున్సిపల్ చైర్మన్ పావని,విశ్రాంత పీఈటీ గోపాలం తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు కృతజ్ఞతలు

మక్తల్, సెప్టెంబర్ 19 : వినాయక నిమ జ్జనాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా రాత్రింబవళ్లు ప్రత్యేక నిఘాతో పనిచేసిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి మక్త ల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలి పారు.గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సిబ్బందిని సత్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ 11రోజులపాటు మక్తల్‌లో కను ల పండువగా జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవం విజయవంతానికి అధికారులు, సిబ్బంది ఎంతో కృషి చేశారని చెప్పారు. కార్య క్రమంలో తాసిల్దార్ శ్రీధర్, సీఐ చం ద్ర శేఖర్, ఎస్సై భాగ్యల క్ష్మిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పావని, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఎంపీ డీవో రమేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వార్తాపత్రికలు చదవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెం బర్ 19 : ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఏదైనా వార్తాపత్రిక చదవాలని, దాని వల్ల ఎన్నో ముఖ్య మైన విషయాలు తెలుస్తాయని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూ బ్‌నగర్ మండలం పరిధిలోని భవా నీతం డాలో రూ.5లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయం నిర్మాణానికి శుంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలా ధ్య క్షుడు మల్లు నర్సింహారెడ్డి, ఎంపీడీవో కరుణశ్రీ, ప్రత్యేకాధికారి లక్ష్మణ్‌సింగ్, పీఈ



సీసీరోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

ర్ ఏఈ టి.రాములు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 19-09-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింటు శ్రీ ఆగీర్ సంతోష్ తండ్రి ఎ. వెంకటేశం, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి, నివాసము: గౌలిగూడ, పూసల బస్తీ, హైద్రాబాద్, తెలంగాణ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, మరియు గ్రామ శివారులోని సర్వే నెం. 283/ఇ నందలి ప్లాట్ నెంబరు. 10, విస్తీర్ణము 240 చదరపు గజములు గల ప్లాటుకు నా క్లయింటు యజమాని. పై కనబరచిన ప్లాటుకు సంబంధించిన లింకు ASGPA దస్తావేజు నెం. 2236/2014, S.R.O. జడ్చర్ల ప్రస్తుతము నా క్లయింటు ఆధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

పై ప్లాటుకు హద్దులు:

తూర్పు: 33 ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాటు నెం.9, **ఉత్తరం:** ప్లాటు నెం.11, **దక్షిణము:** బూరెడ్డిపల్లి శివారులోని సర్వే నెం. 126 యందలి ప్లాటు నెం.12

గోపాల్ ఝువార్, అడ్వకేట్
జడ్చర్ల, సెల్: 9291211196

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

- ప్రజాభవన్‌కు తరలుతుంటే అడ్డగింత
- ఎక్కడికక్కడ నిర్బంధించిన పోలీసులు

బాలానగర్, సెప్టెంబర్ 19 : ప్రజా భవన్ ముట్టడికి బయలు దేరిన బీఆర్ఎస్ నాయకులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని రూ.2లక్షలు రుణమాఫీ చెల్లిం చడంలో పూర్తిగా విఫలం కావడంతో అర్హులందరికీ రుణమాఫీ అమలు చేయాలని గురువారం ప్రజాభవన్ ముట్టడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుని చ్చారు. ఈ నేప థ్యంలో హైదరాబా ద్కు బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు శ్రీనివాసరావు, మాజీ వైస్‌ఎంపీపీ వెంక టచారి, చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, చిల్క మర్రి నర్సింహులు, గోవర్ధన్‌రెడ్డి తదితర నాయకులు బయలుదేరారు. పోలీసులు వారిని అరెస్టు చేసి ఠాణా కు తరలించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్19 : రుణమాఫీతోపాటు ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనందున.. ప్రగతిభవన్ ముట్టడికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ వెళ్తారని స్థానిక పోలీసులు గురువారం ఉదయం నాయకుల ఇండ్ల వద్దకు పోలీసులు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో నాయకులు మెండె శ్రీను, తాహే ర్, మెండె అంజయ్య, జైపాల్‌రెడ్డి, శ్రీశైలం, ప్రకాశ్, నర్సింహులు, రవీందర్ తదితరులు ఉన్నారు.

కోస్గిలో..

మద్దూర్(కోస్గి), సెప్టెంబర్ 19 :బీఆర్ఎస్ నాయకులు ప్రజాభవన్ ముట్టడికి తరలివెళ్తారని పోలీ సులు వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శాసం రామ కృష్ణ, కౌన్సిలర్ జనార్దన్‌రెడ్డి, నేతలు వెంక టేశ్‌నర్సిం హులు, కోనేర్ సాయప్ప, బెజ్జు నర్సింహ ఉన్నారు.

హన్వాడలో..

హన్వాడ, సెప్టెంబర్ 19 : రుణమాఫీ కాని రైతులం దరూ గురువారం ప్రజాభవన్ ముట్టడికి పిలుపు నివ్వాడంతో మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, నాయకులు శ్రీనివాసులు, జంబుల య్య, యాదయ్య, వెంకన్న, కృష్ణయ్యతోపాటు రైతుల ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిచ్చారు.

రైతులను అరెస్ట్ చేసిన పోలీసులు

మూసాపేట, సెప్టెంబర్ 19 : రైతురుణమాఫీ చేయాలంటూ హైదరాబాద్‌కు తరలివెళ్తున్న రైతులను గురువారం మూసాపేట ఎస్సై శ్రీనివాసులు, అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ అరెస్ట్ చేశారు. రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మాయాదవ్ అన్నారు.

రైతుల అరెస్ట్

భూత్పూర్, సెప్టెంబర్ 19 : పట్టణానికి చెందిన రైతులు గురువారం హైదరాబాద్‌కు వెళ్తుండడంతో ఎస్సై చంద్ర శేఖర్ అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. అనంతరం సొంత పూచీక త్తుతో ఎస్సై విడుదల చేశారు. కార్యక్రమంలో సత్తూర్ తిరుపతయ్యగౌడ్, సదానం గౌడ్, శివన్న, బ్రహ్మయ్య, కృష్ణయ్య, తిరు తపయ్య, అంజయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసిన అడ్డాకుల పోలీసులు

మూసాపేటలో రైతులను అరెస్ట్ చేసిన పోలీసులు

బాలానగర్ పీఎస్‌లో నినాదాలు చేస్తున్న నేతలు

భూత్పూర్ పీఎస్‌లో బీఆర్ఎస్ నాయకులు

కోస్గి పీఎస్‌లో బీఆర్ఎస్ నాయకులు

మహిళా సాధికారతే ధ్యేయం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), సెప్టెంబర్ 19 : మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం కౌకుంట్లలోని రైతువేదిక భవనంలో సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమ యంలో ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎల్లన్న, ఎంపీ డీవో శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

పండుగలు సుఖసంతోషాలతో జరుపుకోవాలి : ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 19 : పండగలను ప్రజలందరూ కలిసి మెలిసి సుఖసంతోషాలతో జరు పు కోవాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో ఆమె మాట్లాడుతూ పేట ప్రజలు ఎంతో సౌమ్యులని, తరతరాలుగా శాంతి సహనంతో పండుగలు జరుపుకొనే సంప్రదాయం కొన సాగు తుదన్నారు. అదే స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పట్టణంలో నిన్న చిన్న పిల్లల మధ్య జరిగిన ఘటన అని, దానిని పెద్దగా చేసి రెచ్చగొట్టే విధానంలో ఎవరూ చూడవద్దన్నారు. అంతకు ముందు డీసీసీ మాజీ అధ్య క్షుడు శివకుమార్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

ధ్రువపత్రాల పరిశీలన

మహబూ బ్‌గర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 19 : మహబూ బ్‌గర్ జిల్లాలోని కేజీబీవీల్లో బోధన సిబ్బంది ఖాళీల భర్తీకి 1:3 నిష్పత్తిలో ఎంపికైన అభ్య ర్థులకు గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన చేప ట్టారు. మొత్తం 14 పోస్టులకు 40 మంది అభ్యర్థులు హాజర య్యా రు. సర్టి ఫికేట్స్ పరిశీలన అనంతరం 1:1 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చడం జరిగిందని డీఈవో రవీం దర్ తెలిపారు. అ భ్యంతరాలుంటే ఈ నెల 20వ తేదీ మధ్యా హ్నం 2గంటల్లోగా ఫిర్యాదు చేయాలన్నారు.

మీదితండాలో వైద్యశిబిరం

నారాయణపేటరూరల్, సెప్టెంబర్ 19 : మండలం లోని మీదితం డాలో గురువారం కోట కొండ పీహె చ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా 60 మందికి వైద్య, రక్త పరీక్షలు నిర్వహించిన ట్లు ప్రోగ్రాం అధికారి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

ప్రగతిచక్రం అవార్డుల పంపిణీ

నారాయణపేటరూరల్, సెప్టెంబర్ 19 : పేట ఆర్టీసీ డిపోలో ఆగస్టు నెలలో అత్యంత ప్రతిభ కనబర్చిన కండక్టర్లు, డ్రైవర్లకు గురువారం ఆర్ఎం శ్రీదేవి ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఎం లావణ్యాతోపాటు ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

సూక్ష్మ జీవుల స్వరూపంపై రంగోలి

జడ్చర్ల, సెప్టెంబర్ 19 : సూక్ష్మ జీవుల స్వరూపం అంశంపై గురువారం బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన మైక్రోబ యాలజీ విద్యార్థులు రంగవల్లులు (ముగ్గుల పోటీలు) నిర్వహిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ కంటికి కని పి చని అతి సూక్ష్మమైన జీవు లను రంగవల్లుల రూపంలో ఆకర్షణీయంగా ఎంతో సృజనాత్మకతతో రూపొందించారని విద్యార్థులను అభి నందించారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభా గాధిపతి మాధురి, డా. సదా శివయ్య, డా.నాగలక్ష్మి, కె.లత తదితరులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

నారాయణపేట, సెప్టెంబర్ 19 : జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన ఘటన నేప థ్యంలో వీహె చ్‌పీ, భజరం గ్‌దళ్ పిలుపు మేరకు గురువారం పట్ట ణంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాలు, సినిమా థియేటర్లు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.

పారదర్శకంగా ఓటరు జాబితా

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

మహబూ బ్‌గర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : పార దర్శకంగా ఓటరు జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్ని కల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మహబూ బ్‌గర్ జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఓటరు ఫొటో కచ్చితంగా గుర్తించేలా ఉండాలన్నారు. ఒకరికి బదులు మరొకరి ఫొటో, మసకగా ఉండే ఫొటోలు ఉంటే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. చని పోయిన వారిని ఓటరు జాబితా నుంచి వారి డెత్ సర్టి ఫికెట్ పరి శీలించి తొల గించాలన్నారు. ఓటరు నివ సిస్తున్న ప్రాంతంలోనే వారికి దగ్గరగా ఉన్న పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఒకే వ్యక్తికి రెండు ఓటరు కార్డులుంటే తొలగించాలని సూచించారు. 1 జనవరి 2025 వరకు 18 సంవత్స రాలు దాటే వారి వివరాలను సేకరించాలన్నారు. అనంతరం కలెక్టర్ విజ యేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో 835 పోలింగ్ స్టేషన్లు, మొత్తం 10,07,986 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఐడీవోసీ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను పరిశీలించారు. కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, ఎస్.మోహన్ రావు, ప్రత్యేక కలెక్టర్ ముకుందరెడ్డి పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే దరఖాస్తు చేసుకోవాలి

నవాబ్‌పేట, సెప్టెంబర్ 19 : ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీ డీవో జయరాంనాయక్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా అభ్యంతరా లపై వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ గ్రామాల్లో ఓటరు జాబితాలో ఏవైనా పొర పాట్లు దొర్లితే వాటిని ఓటర్లు సరి చేసుకునే విధంగా రాజ కీయ పార్టీల నాయకులు చర్యలు తీసు కోవాలని కోరారు. ఏవైనా పొరపాట్లు దొర్లినట్లయితే ఓటర్లు వ్యక్తి గతంగా ఆయా జీపీలో ఈనెల 21వ తేదీ వరకు దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో భద్రునాయక్, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆంజ నేయులు, రాజ శేఖర్, రామకృష్ణ పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, సెప్టెంబర్ 19 : మండల పరిషత్ కార్యా లయంలో గురువారం ఓటరు జాబితాపై దేవరకద్ర, కౌకుంట్ల మండలానికి చెందిన రాజ కీయ పార్టీ నాయ కులతో ఎంపీడీవో శ్రీనివాసులు సమావేశం నిర్వ హిం చారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, రాంపండు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

మరికల్, ధన్వాడ మండలాల్లో..

మరికల్,/ధన్వాడ, సెప్టెంబర్ 19 : గ్రామ పంచా యతీ ఎన్నికల కో సం రూపొందించిన ఓటరు జాబి తాల్లో మృతి చెందిన వారి ఓట్లు ఉన్నాయని వారి ఓట్లను తొల గించాలని అఖిలపక్ష నాయకులు సూచిం చారు. గురువారం మరికల్, ధన్వాడ మండలాల్లోని ఎంపీ డీవో కార్యాలయాల్లో అఖిలపక్ష సమా వేశం ని ర్వహించారు. సమావేశాల్లో మరికల్ ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాశ్, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డిపాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో జయరాంనాయక్

భూత్పూర్‌లో..

భూత్పూర్, సెప్టెంబర్ 19 : ఓటరు జాబితా సవర ణకు రాజ కీయ పార్టీల నేతలు సహకరించాలని ఎంపీ డీవో ప్రభాకరాచారి కోరారు. గురువారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీదేవి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కిట్టు, రాంరెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్, కృష్ణ మండలాల్లో..

మాగనూరు/కృష్ణ, సెప్టెంబర్ 19 : ముసా యిదా ఓటరు జాబితాపై ఈనెల 21వ తేదీ వరకు అభ్యంత రాలు తెలపాలని ఎంపీడీవోలు కృష్ణ, రహ్మ తుద్దీన్ జానయ్య తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాల యాల్లో రాజకీయ పార్టీల ప్రతిని ధులతో సమావేశం నిర్వహించారు.

హన్వాడలో..

హన్వాడ, సెప్టెంబర్ 19 : గ్రామ పంచాయతీతో పాటు వార్డుల వారీగా ఉన్న ఓటరు లిస్టులో పేర్లు, ఫొటోలు తప్పులు లేకుండా చర్యలు తీసు కోవాలని అఖిలపక్ష నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో అధ్య క్షతన ఓటర్ లిస్టుపై వివిధ పార్టీ నాయ కులతో సమావేశం నిర్వహించారు.

ప్రతిభ వెలికి తీసేందుకు ఎస్జీఎఫ్

భూత్పూర్, సెప్టెంబర్ 19 : క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్(ఎస్జీఎఫ్)ను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి నాగయ్య అన్నారు. గురువారం స్థానిక జెడ్పీహె చ్‌ఎస్ పాఠశా లలో ఎస్జీఎఫ్ క్రీడలలో భాగంగా అండర్-14, అండర్-17 విభాగాలకు సంబంధించి పోటీలను ని ర్వ హిలచారు. ఎంఈవో నాగయ్య, క్లస్టర్ హెచ్‌ఎం ఆ నందమ్మ ప్రారంభించారు. మండలంలోని 13పా ఠశా లలకు చెందిన 200మంది క్రీడాకారులు పాల్గొనగా 40మంది జిల్లా స్థాయి పోటీలకు అర్హతను సాధించి నట్లు ఎస్జీఎఫ్ ఇన్‌చార్జి రమేశ్ తెలిపారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 19 : హక్కులను సాధించుకునే వరకు విధులు బహిష్కరించి సమ్మె చేపడుతామని ఆరోగ్య శ్రీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం రెండో రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సమ్మెను చేపట్టారు. అదనపు కలెక్టర్ మోహన్‌రావును కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, గిరిప్రసాద్, మురళీమోహన్, ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

బీడీ కార్మికులకు వైద్య పరీక్షలు

ధన్వాడ, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలో గురు వారం వైద్యా రోగ్య శాఖ ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు టీబీ, బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు మునీర్‌అ హ్మద్, నందినిపాల్గొన్నారు.

టిప్పరు పట్టివేత

బాలానగర్ (రాజా పుర్), సెప్టెంబర్ 19 : రాజా పూర్ సమీపంలో బుధవారం రాత్రి ఇసుకను అక్ర మంగా తరలిస్తున్న టిప్పరును పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. ముదిరెడ్డిపల్లి నుంచి రాజా పుర్ వైపు వెళ్త న్న టిప్పరును ఆపి పరి శీలించగా అనుమ తులు లేకుం డా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. డ్రైవరును అ దుపులోకితీసుకుని, టిప్పరును ఠాణాకు తరలించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మహ బూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 19 : ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లా యీస్ సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో సమావేశం నిర్వ హించారు. సమా వేశానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లా డారు. అనం తరం ఎమ్మెల్యే యెన్నంను సన్మానించారు. కార్య క్రమంలో రాజసింహుడు, జగపతి రావు, జీవీ పాల్, ఉమేశ్‌కుమార్, ఆంజ నే యులు పాల్గొన్నారు.

కాలుష్యం పరిశీలన

బాలానగర్ (రాజా పుర్), సెప్టెంబర్ 19 : పోలెపల్లి పారిశ్రామిక వాడలోని కాలుష్య కారక పరిశ్రమల నుంచి వెలువ డు తున్న కాలు ష్యాన్ని... కాలుష్యం కార ణంగా పాడైపో తున్న పంట పొలాలను గురు వారం కాలుష్య నియంత్రణ మండలి అధి కారులు పరి శీలించారు. పీసీబీ ఈఈ సురే శ్, ఈఈ విద్యుల్లత పారిశ్రా మిక వాడ కు అత్యంత సమీపంలోని రాయపల్లి గ్రామ పరిధిలోని పొలాల్లో పారు తున్న కాలుష్య జలాన్ని, పాడైన పంటలను పరి శీలించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

బాధిత కుటుంబాలకు ఆల పరామర్శ

భూత్పూర్, సెప్టెంబర్ 19 : మండలంలోని అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుం బాలను గురువారం పరా మర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్త చట్కరి శశిబాబు తల్లి నాగమ్మ అనా రోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. అదేవిధంగా ఇటీవల బుచ్చన్న అనే వ్యక్తి మరణించారు. బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆల శ్రీకాం త్‌రెడ్డి, ఖాజ, షాకీర్‌పాషా, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, సెప్టెంబర్ 19 : అంతర్జాతీయ వయోవృద్ధుల దినో త్సవం సందర్భంగా జిల్లాలో విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులు, సంస్థలకు పురస్కారాలు అందజేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జయ గురువారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన వయోవృద్ధులు, సంస్థలు ఈనెల 25లోపు హైదరా బాద్‌లోని మలక్‌పేట్‌లో దివ్యాంగుల సంక్షేమ భవన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. దర ఖాస్తు ఫారా లను www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందాలన్నారు. మిగతా వివరాలకు 9652394751 లేదా 040 245590480 నెంబ ర్లను సంప్రదించాలని కోరారు.

చెరువు భూములను కాపాడాలి

జడ్చర్ల, సెప్టెంబర్ 19 : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని చెరు వు భూములను కాపాడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద య్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని బీసీ జాగృతి సేవ కార్యాలయంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లా డారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, మున్సిపాలి టీలు, మండ లాలు, గ్రామాల పరిధిలోని చెరు వుల్లో ఎఫ్‌టీఎల్, ఎల్‌ఎఫ్‌టీ బఫర్ జోన్ పరిధిలోని అంగుళం భూమిని వదలకుండా సంరక్షించాలన్నారు. సమా వేశంలో బొల్లె మోని నిరంజన్, గౌడుగు నర్సిం హులు, కుర్వగడ్డపల్లి గో పాల్, లింగంపేట శేఖర్, భీమ్‌రాజ్, శివశంకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషణ పక్షం

దామరగిద్ద, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణు లకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వ హిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, సూపర్ వైజర్ రైపాలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

హన్వాడ, సెప్టెంబర్ 19 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో ఈ నెల 21న నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో నిర్వహించే వియోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్య క్షుడు బాలరాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అ సెంబ్లీల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య నాయకులు మధు, నర్సిములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత

ఊట్కూర్, సెప్టెంబర్ 19 : మండలంలోని ఓబులా పుర్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు విరాళం అంద జేశారు. రూ.10 వేల విరా ళాన్ని గురువారం పాఠశాల హెచ్‌ఎం వెంక టేశ్‌రెడ్డికి అందజే శారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అరవిం ద్‌గౌడ్, మల్లేశ్, సిద్ధు, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలి

మహ్మదాబాద్, సెప్టెంబర్ 19 : సెకండ్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేచాలని మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లా యీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహ్మదాబాద్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సందర్శించి రెండో ఏఎన్‌ఎంల సమస్యలపై సర్వే చేప ట్టారు.

కనీస వేతనం అమలు చేయాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 19 : ఆరోగ్యశ్రీలో పనిచేసే ఆరోగ్య మిత్రలకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 22,750 అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఆరోగ్య శ్రీ సిబ్బంది యూనియన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్ డిమాండ్ చేశా రు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్ర మం చేపట్టి ఏవో జయసుధకు వినతిపత్రం అంద జేశారు.

విద్యార్థులను తీర్చిదిద్దడమే నిజమైన సన్మానం

బాలానగర్, సెప్టెంబర్ 19 : విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిం చడంతోపాటు వారిని సమాజం గౌరవించే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపా ధ్యాయులకు నిజమైన సన్మానమని డీఈవో రవీందర్ అన్నారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం బాలానగర్‌లో ఉత్తమ ఉపా ధ్యా యులను సన్మానించి మాట్లా డారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య గౌడ్, టీజీయూఎస్ అధ్యక్షుడు నారాయణ, యూటీఎఫ్ అధ్యక్షుడు జగదీశ్, టీపీయూఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌తోపాటు పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానంలో నిలపాలి

మహ బూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 19 : జాతీయ నమూనా సర్వే (న్యాస్)లో మహ బూబ్‌గర్ జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించి పాల మూరును ఉన్నత స్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. తెలంగాణ సాంఘికశాస్త్ర ఉపా ధ్యా యుల ఫోరం మహ బూబ్‌గర్ జిల్లా ఆధ్వర్యంలో 6వ తరగతి విద్యా ర్థులకు సాంఘిక శాస్త్ర స్టడీ మెటీరియల్ (మ ల్టీపుల్ చాయిస్ ప్రశ్నలు)ను గురువారం కలెక్ట రేట్‌లో డీఈవో, ఫోరం సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంవో దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బైకని బాలుయా దవ్, సాంఘికశాస్త్రం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రతంగపాణిరెడ్డి, జిల్లా అధ్య క్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌గౌడ్, సభ్యులు శివ రాజ్, బురాన్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీఎస్‌లో మెడికల్ ఎగ్జిబిషన్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 19 : మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, దవాఖాన ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు విద్యార్థులకు మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్వీఎస్ రెసిడెన్సీ డైరెక్టర్ రాంరెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఏనుగొండ ఎస్వీఎస్ దవాఖాన మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే ఈ ఎగ్జిబిషన్‌కు అనుమతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

అక్రమంగా ఎర్రమట్టి తరలింపు

ధన్వాడ, సెప్టెంబర్ 19 : మండలంలోని మంత్రోనిపల్లి వెంకటేశ్వర స్వామి గుట్ట నుంచి కొంత మంది అక్రమార్కులు ఎలాంటి అనుమ తులు లేకుండా రాత్రి వేళలో ఎర్రమట్టిని తరలిస్తున్నారు. ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ ఆశ్రమానికి 10 ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తే కొత్త పల్లికి చెందిన బినామీ కాంట్రాక్టర్ జేసీబీ, ట్రాక్టర్లతో ఎర్రమ ట్టిని అక్ర మంగా తరలిస్తున్నారు. ఈ విషయమై తాసీల్దార్ సింధుజాను వివరణ కోరగా బిజ్వార్ ఆశ్రమానికి 40 ట్రిప్పులకు అనుమతి ఇచ్చామని, కొత్త పల్లికి చెందిన వారికి ఏలాంటి అనుమ తులు ఇవ్వ లేదని తెలిపారు.